# AWARENESS PROGRAM BREAST CANCER

In the View of WORLD BREAST CANCER MONTH ON OCTOBER,-2021.NSS unit has conducted the AWARENESS PROGRAMME ON BREAST CANCER at Usharama College on 20-10-2021 in this camp about 200 members of Girls students are participated. In this programme chief gust Dr. Aneela patibandla, Cancer Oncologist, American Oncology Institute, Vijayawada was participated and deliver the speech to volunteers about Cancer cause and treatment prevention and types of cancer etc. The College Principal Dr.G.V.K.S.V.Prasad, give speech about the importance of NSS Volunteers role to prevent cancer in society etc.



## ఉషారామాలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన

గన్నవరం, మేజర్‌న్యూస్: రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం తేల ప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశా లలో జరిగింది. కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.వి.శ్రీహరి బాబు ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సు లో అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్ విజయ వాడ నుండి ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు అనీల పాటిబండ్ల మహిళా విద్యార్థులకు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ప్రస్తుత ఆహార అలవాట్లు, వ్యాయామం లేకపోవడం సెల్ఫ్ బ్రెస్ట్ ఎక్జామినేషన్ చేసుకోకపోవడం వంటి కారణాల వలన ఈ వ్యాధి వస్తోందని తెలిపారు. ప్రతి నెల మహిళలు సెల్ఫ్ బ్రెస్ట్ ఎక్జామినేషన్ టెక్నిక్స్ పాటించడం వలన ఈ వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించవచ్చుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ABN ఆంధ్రజ్యోతి

VIJAYAWADA

## మహిళలకు రొమ్ము కేన్సర్‌పై అవగాహన ఉండాలి

**ఉంగుటూరు, అక్టోబరు 20 :** మహిళలను ఎక్కువ ఇబ్బందికి గురిచేసే రొమ్ము కేన్సర్ (బ్రెస్ట్ కేన్సర్)వ్యాధి పట్ల ప్రతి మహిళ అప్రమత్తంగా వుంటూ అవగాహన కలిగి ఉండాలని అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (విజయవాడ) ప్రముఖ కేన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ పాటిబండ్ల అనీల అన్నారు. రొమ్ము కేన్సర్ అవగాహనా మాసం సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీహరిబాబు ఆధ్వర్యంలో తేలప్రోలు ఉషారామా కళాశాలలో విద్యార్థినులకు బుధవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అనీల మాట్లాడుతూ శరీరానికి సరైన వ్యాయామం లేకపోవటం, జంక్‌ఫుడ్స్ తీసుకోవటం లాంటి కారణాలు రొమ్ము కేన్సర్ వ్యాధి బారినపడేందుకు అవకాశాలు పెంచుతున్నాయన్నారు. మహిళలు ప్రతినెలా సెల్ఫ్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్ టెక్నిక్స్ పాటించాలని, తద్వారా ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, సరైన వైద్యం పొందవచ్చునని తెలిపారు. కళాశాల యాజమాన్యం, విద్యార్థినులు పాల్గొన్నారు.

రొమ్ము కేన్సర్‌పై అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు


MAGNITUDE OF THE PROBLEM
REDMI NOTE 8 PRO
AI QUAD CAMERA


SYMPTOMS
New lump in breast or underarm
Thickening or swelling of part of breast
Irritation or dimpling of breast skin
Redness or flaky skin in nipple area or breast
Pulling in of nipple/ pain
Nipple discharge including blood
Any change in size or shape of breast
Pain in any area of breast